నవ రసాల

# వెలుతురు కిరణాలు

వీర రసం

# శ్రీశ్రీ

> "నీఅంతు ఇప్పుడే తేల్చేస్తా" అంటూ, గురిచూసి గొడ్డలి విసిరాడు గెరిల్లా యోధుడు. ఎదురుగుండా గొడ్డంకి చెట్టునానుకుని పొంచున్న పోలీసు వుద్యోగి మోకరించి చూస్తున్నాడు. దూసుకువస్తోంది గొడ్డలి. పోలీసాయన పాముని చూసిన కప్పలాగా నిశ్చలంగా వున్నాడు. ఇద్దరికీ మధ్య ముప్ఫయి మీటర్ల కన్నా ఎక్కువ దూరం లేదు.

గెరిల్లా యోధుడి గొడ్డలి నిమిషానికైదుమైళ్ల వేగంతో పోతోంది.

ఈ దేశంలో, ఆ మాట కొస్తే, ఏ దేశంలోనైనా చాలామంది ధీరులున్నారు. అంతకు మించి అనేక రెట్లమంది పిరికి వాళ్లూ వున్నారు.

వీరుల్ని గురించి పిరికి వాళ్ళకి ఆచూకీ యిచ్చేవాళ్లూ వున్నారు.

వీరుల నెత్తిమీద బహుమతి ప్రకటించి తమదారిని నిష్కంటకం చేసుకోవచ్చుననే ప్రభుత్వాలూ ఉన్నాయి.

అయినా, వీరులు ప్రభవిస్తూనే ఉంటారు. ప్రభుత్వాలను పడగొడుతూనే వుంటారు అయితే నిత్యమూ జరిగే సంఘటన కాదు. అనుదినం జరిగేది. ఇలాటి వీరులు వందల సంఖ్యలో మరణిస్తూ ఉండడం.

ఒక ఉషస్సు పుట్టాలంటే ఎన్నో కోట్ల నక్షత్రాలు చనిపోవాలన్న కవి మాట కవిత్వమే గాదు, యదార్థం కూడా!

వీరుడి గొడ్డలి ఒక సెంటీమీటరు వారలో తప్పింది. చెట్టులో చిక్కుకుంది. పోలీసాయన బతికి బయటపడ్డందుకు అతనికే ఆశ్చర్యం వేసింది. మళ్ళీ కరచరణాదులాడు తున్నాయి. క్షణకాలం శవంలాగయి పోయిన అతని శరీరంలో చైతన్యం ప్రవహిస్తోంది.

మూసిన కళ్లు ఒక్కసారి తెరచి చూశాడు. వీరుడు పొదల్లో మాయమవుతున్నాడు.

పోలీస్ ఆఫీసర్ విజిల్ ఊదాడు. రివాల్వరును సవరించి పొజిషన్‌లోకి తెచ్చా రెండు జీపులలో వచ్చిన పోలీసు దళాలు ఆ ప్రాంతాన్నంతా చుట్టుముట్టాయి. గత్యంతరం లేదు. దాగడానికి పొదలు లేవు.

పరుగెత్తుతున్న వీరుణ్ణి గురిచూసి ఒక పోలీసు జవాను తుపాకి కాల్చాడ గురి తప్పింది గానీ వీరుడి తొడల్లోకి దూసుకుపోయింది.

వీరుడు పడిపోయాడు. స్పృహదప్పి మాత్రం కాదు. అతని దగ్గరికి అందరూ భయపడుతున్నారు. పోలీస్ ఆఫీసరు కొంచెం ధైర్యం చేసి అల్లం నుంచీ వీరుడి రెండవ కాలిమీద రివాల్వరు పేల్చాడు.

వీరుణ్ణి జిల్లా హెడ్ క్వార్టర్స్‌కి తీసుకుపోయారు. ఒకపోలీసు ఠాణాలో నిర్బంధించారు. తర్వాత అతణ్ణి పెట్టిన చిత్రవధలను గురించి ఇక్కడ రాయను.

చెప్పేనుగాదూ, ఈ జరిగినదంతా మన దేశంలోనే జరిగిందనుకోనక్కరలేదు. అనుకునే వాళ్లు అనుకోడానికి నాకు అభ్యంతరం లేదు.

పారిపోతూండగా ఒక బందిపోటును కాల్చి చంపడం జరిగిందని కొన్ని పత్రికలూ, పోలీసులు ఆత్మరక్షణార్థం కాల్పులు చెయ్యగా ఒక దేశద్రోహి మరణించాడని కొన్ని పత్రికలూ ప్రకటించాయి.

వీరుడింకా బ్రతికే ఉన్నాడు. ఒక ఉన్నత రక్షక భటాధికారి జైలు సెల్లులో అతణ్ణి ప్రశ్నిస్తున్నాడు.

"నీ పేరేమిటి?"
"మానవుడు"
"ఓహో అలాగా పశువ్వనుకున్నాను. మనిషివే
అన్నమాట. సరే, నీ ఊరేమిటి?"
"ప్రపంచం"
"అదో ఊరిపేరుకాదు. అతి తెలివిగా జవాబు
చెప్పడం మాని నీవే ఊళ్లో పుట్టావో
ఆ ఊరిపేరు చెప్పు".
"ఆ ఊరినెప్పుడో మీవాళ్ళు నేలమట్టం చేశారు."
"నేలమట్టం చేయకముందు, దానికో పేరు లేదూ?"
"ఉంది. ప్రపంచంలో కుగ్రామం."
"ఇక నిన్ను ప్రశ్నించి లాభంలేదు. ఇదిగో
చూడబ్బాయి! నువ్వు కుర్రవాడివి. బతికి బాగు
పడవలసిన వాడివి. దేశానికి నీలాటి యువకులు
ఎంతో అవసరం. నా మాట విని-"
"విని, మా రహస్యాలు చెప్పేస్తే మా వాళ్ళందరికీ
ద్రోహం చేస్తే, నాకు మంచి ఉద్యోగం యిస్తారు.
నన్ను మీ మార్గంలో బాగు చేస్తారు. అంతేగదూ!
యూ స్కంక్!"
అరదండాల చేతులు పోలీసు ఉద్యోగి నెత్తిమీద
పడబోయినాయి.

ఇలాంటి ఆఘాయిత్యం ఏదో జరుగుతుందని అనుకుంటూనే ఉన్న పోలీసు ు నేర్పుగా తప్పించుకున్నాడు. ఇద్దరు పోలీసు జవాన్లను లోనికి రమ్మన్నాడు. షన్ నిర్బంధితుణ్ణి చంపకూడదంటూనే "బయటకు తీసికెళ్ళి వీణ్ణి కాల్చేయండి" ు వేశాడు.

్గా చీకట్లుపోని, బాగా వెల్తురురాని సమయం అది. అప్పుడు వీరుడు ర్వకంగా తుపాకీ గుళ్ళను స్వీకరించాడు.

ఆ చీకట్లో అతనికేవో వెలుతురు కిరణాలు కనిపించాయి. అవి తాను చదువుకునే గదిలో పెట్టుకున్న మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్, మావోల వర్ణచిత్రాలు.

ముద్రణ : జ్యోతి మాసపత్రిక మే 1977